క్లుప్తంగా

మహిళా వర్సిటీలో జిమ్ ప్రారంభం



వ్యాయామ పరికరాలను పరిశీలిస్తున్న వీసీ ఉమ

తిరుపతి రూరల్ : పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంలో నూతన జిమ్‌ను వీసీ ఆచార్య ఉమ శుక్రవారం ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ మహిళలకు వ్యాయామం ఎంతో అవసరమని, అందుకు తగ్గట్టుగానే జిమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అధ్యాపకులు, సిబ్బంది ఈ జిమ్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే కోచ్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రిజిస్ట్రార్ రజని పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

తిరుపతి లీగల్ : కేసులతో నిత్యం కుస్తీ చేసే



బహుమతులందిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి శేషాద్రి నాయుడు

న్యాయవాదులకు క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి దామా శేషాద్రినాయుడు తెలిపారు. ఇటీవల న్యాయవాదులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు పంపిణీ చేశారు.

మాజీ సైనికులకు సత్కారం



సత్కరిస్తున్న వాకర్స్

తిరుపతి కల్చరల్ : వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ సైనికులు శంకర్ రాజు, వసంతరాయల్, సాయికృష్ణమరాజు, రవిచంద్రారెడ్డి, కామేశ్వరరావు, వెంకటరమణారెడ్డి, రఘుపతి, జయచంద్ర, కేవీ.రెడ్డి, సీహెచ్ గల్లయ్య, సదాశివరెడ్డి, మునికృష్ణయ్య, జయరామయ్యను శుక్రవారం ఘనంగా సత్కరించా రు. వాకర్స్ కృష్ణమూర్తి, సుబ్బారావు, సుకుమార్ రాజు, వెంకటరాయల్, రామస్వామి, సాయిబాబా, మంజుల, ఎంపీ.రెడ్డి, సోమేశ్వరరావు, ఆదినారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామమూర్తి, ఉషశ్రీ, వాకర్స్ పాల్గొన్నారు.

హాస్టల్ భవనం ప్రారంభం

తిరుపతి సిటీ: ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినుల కోసం పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో నిర్మించిన నూతన హాస్టల్ భవనాన్ని వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు ప్రారంభించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థి శివరామి రెడ్డి హాజరయ్యారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారం

తిరుపతి సిటీ : పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన తంబవానికుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 13 మందికి శుక్రవారం నగదు పురస్కారం అందించారు. హెచ్‌ఎంలు సుజాత, ప్రవీణ్, ఎస్ఎంసీ చైర్మన్ కదిరి రాజేంద్ర, మునిరత్నం, మనీష్ గుప్తా పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఉత్సవాలకు ఆహ్వానం

తిరుపతి రూరల్ : పద్మగిరిపై వెలసిన శ్రీబాలజ్ఞాన దండాయుధపాణి ఆలయంలో నిర్వహిస్తున్న ఆడికృత్తిక మహోత్సవాలకు రావాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు విజయసింహారెడ్డి, హేమంత్‌కుమార్‌రెడ్డి ఆహ్వానించారు. శుక్రవారం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసానికి వెళ్లి తీర్థప్రసాదాలను అందించారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా పండులో భూమన కరుణాకరరెడ్డి, అభినయ్‌రెడ్డి, మేయర్ శిరీష తదితరులు



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి



ఘనంగా.. తిరంగా

- వాడవాడలా జెండా పండుగ
- సగర్వంగా ఎగిరిన మువ్వన్నెలు

తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో శుక్రవారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రోద్యమ స్ఫూరిని ఇనుమడింపజేశారు. జాతీయ జెండాను సగర్వంగా రెపరెపలాడించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. దేశభక్తిని పెంపొందించుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. భరతమాత కీర్తి పతాకను అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేయాలని కోరారు. ఉత్తమ సేవలకు పురస్కారాలు ప్రదానం చేశారు. పేదలకు అన్నదానం చేపట్టారు. మువ్వన్నెలను చేతపట్టి ర్యాలీలు నిర్వహించారు. జాతీయ భావం చాటుకుంటూ నినాదాలు చేశారు. స్వతంత్ర సమరంలో ప్రాణాలర్పించిన త్యాగధనుల సేవలను స్మరించుకున్నారు. మహనీయులు చూపిన బాటలో దేశాభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తామని ప్రతినబూనారు.

– తిరుమల/తిరుపతి తుడా/తిరుపతి సిటీ/ తిరుపతి అర్బన్/ తిరుపతి కల్చరల్/ తిరుపతి లీగల్/ తిరుపతి మంగళం/తిరుపతి రూరల్/ చంద్రగిరి/పాకాల/ రామచంద్రాపురం



అవార్డు అందుకుంటున్న విశ్వం విద్యార్థులు



కోర్టు ఆవరణలో...



కార్పొరేషన్ కార్యాలయంలో..



ఆఫీసర్స్ క్లబ్‌లో..



అన్నదానం చేస్తున్న పీసీ రాయులు



ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో..



డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో..



ఎస్వీడబ్ల్యూ జూనియర్ కళాశాలలో..



టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో..



ఎంబీయూలో..



హీరా ఉర్దూ పాఠశాలలో..



ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో..



ఎస్వీ జూపార్క్‌లో..



తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో..,



స్విమ్స్ ఆస్పత్రిలో..



ఎస్వీయూలో..



పాకాలో..



ఎస్వీ వెటర్నరీలో..



రామచంద్రాపురంలో..



ఎన్ఎస్‌యూలో..

సేవలకు ప్రశంస

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు శుక్రవారం ప్రశంసాపత్రాలు అందించారు. వేర్వేరు కార్యక్రమాల్లో మంత్రి ఆనం, కలెక్టర్ వెంకటేశ్వర్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి చేతులమీదుగా పురస్కారాలు ప్రదానం చేశారు. జిల్లాలోని పలుశాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న 391 మందికి అవార్డులు అందజేశారు. అలాగే టీటీడీలో పనిచేస్తున్న 41 మంది అధికారులు, 278 మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. – తిరుపతి అర్బన్/ తిరుమల/ అన్నమయ్య సర్కిల్



మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న ఆర్‌డీఓ కార్యాలయం ఏఓ రూప్సీలక్ష్మి



టీటీడీ అధికారుల చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న చరణ్‌కుమార్



ప్రశంసాపత్రం అందుకుంటున్న వీజీఓ సురేంద్ర



స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి



సేవా పతకం అందుకుంటున్న ఏఆర్ ఎస్ఐ రమేష్ బాబు

నోటీస్ బోర్డు

- ఇస్కాన్ మందిరంలో ఉదయం 9 గంటల నుంచి రాధాగోవిందుల దర్శనం, సాయంత్రం 4 గంటలకు ఉట్లోత్సవం, రాత్రి 7.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు.
- శ్రీకపిలేశ్వరస్వామి ఆలయంలో ఆడికృత్తిక వేడుకల్లో భాగంగా ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 గంటలకు తిరువీధి ఉత్సవం.
- శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉదయం 9 నుంచి రాష్ట్ర స్థాయి ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్ పోటీలు.
- మంగళం రోడ్డు, విద్యానగర్‌లోని పుష్పగిరి మఠంలో సాయంత్రం 4 గంటలకు సామూహిక వరలక్ష్మీవ్రతం.

దుప్పట్లు, చీరల పంపిణీ

తిరుపతి కల్చరల్ : తిరుపతి సిటీ చాంబర్ ఆధ్వర్యంలో రుయా ఆస్పత్రి వద్ద సుమారు 250 మంది రోగులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. చాంబర్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను అతిథులు అభినందించారు. తుడా చైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి, రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బి.లక్ష్మీపతి, సూపరింటెండెంట్ డాక్టర్ రాధ, ఏపీ జ్యువెలరీ మర్చెంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కేవీ సత్యనారాయణ, షణ్ముగం యాదవ్, కరుణానిధి, జయకుమార్ పాల్గొన్నారు.

అకడకమిక్ కన్సల్టెంట్ల ఆవేదన

తిరుపతి సిటీ : ఎస్వీయూలో తొలగింపబడిన అకడమిక్ కన్సల్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్ అర్హత ఉన్నప్పటికీ తొలగించడం అన్యాయమని వాపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నెట్ క్వాలిఫై కాని వారిని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున 43 మంది అధ్యాపకుల కడుపు కొట్టడం దారుణమంటున్నారు. ఇప్పటి వరకు అండగా నిలిచిన వర్సిటీ పాలకమండలి సభ్యులు సైతం ఒక్కసారికి స్వరం మార్చి అధికారులకు వంతపాడడం వెను ఆంతర్యమేంటని ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి సేవలందించినందుకు నిలువునా రోడ్డున పడేశారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పునరాలోచించుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఉచిత వైద్యశిబిరం రేపు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్ : నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అంబేడ్కర్, పూలే ఫౌండేషన్ ఫౌండేషన్ చైర్మన్ పరసారత్నం తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కేతారి శ్రీనివాసులుకు నివాళి



నివాళులర్పిస్తున్న భూమన, అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: సాక్షి ఫొటోగ్రాఫర్ కేతారి మోహన్ కృష్ణ తండ్రి శ్రీనివాసులు శుక్రవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వెంటనే వారి నివాసానికి వైఎస్సార్‌సీపీ చిత్తూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి, నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి చేరుకుని శ్రీనివాసులు భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

గుట్టుగా గుట్ట మీద పాగా!

తిరుపతి నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది. భూముల ధర ఆకాశాన్నంటుతోంది. ఇంతలో కూటమి ప్రభుత్వం వచ్చింది. పచ్చనేతలకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. ఇదే అదనుగా దండాయుధపాణి కొలువైన పద్మగిరిపై ఓ టీడీపీ నాయకుడి కన్ను పడింది. అనుకున్నదే తడవుగా.. అధికారమే అండగా కొండను కబళించే దిశగా అడుగు పడింది. ముందుగా వంద అంకణాల భూమి కబ్జాకు గురైంది. అందులో చిన్నపాటి షెడ్డు వెలిసింది. క్రమేణా కొండను కమ్మేసేందుకు ప్రయత్నం మొదలైంది.

- పద్మగిరి కొండను కబళించేందుకు పచ్చనేత యత్నం
- ఇప్పటికే వంద అంకణాలను చదును చేసిన వైనం
- ఆక్రమణకు అడ్డుగా ఉందని ఓ ఇంటి ప్రహరీ గోడ ధ్వంసం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికార యంత్రాంగం



పద్మగిరి కొండపై టీడీపీ నేత నిర్మించిన షెడ్డు



ఆక్రమిత భూమికి వెళ్లేందుకు ఓ ఇంటి ప్రహరీ గోడను ధ్వంసం చేసి దృశ్యం

సాక్షి, టాస్క్‌ఫోర్స్ : తిరుపతి రూరల్ మండలంలోని తనపల్లె వద్ద పద్మగిరి కొండపై ఓ పచ్చనేత కన్నేశాడు. ఎలాగైనా ఆ కొండకు ఆనుకుని ఇంటి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నాడు. అధికారం అండతో గుట్టుగా కొండను తవ్వి వంద అంకణాల స్థలం చదును చేసుకున్నాడు. కొండను తవ్వి భూమిని చదును చేయడానికి ఆక్రమిత స్థలానికి సమీపంలోని ఓ నిరుపేద ఇంటి ప్రహరీ గోడలను నిలువునా కూల్చేశాడు. దీంతో ఆ ఇంటి యజమాని దిగులుతో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై మంచం పట్టాడు. అధికార పార్టీ నాయకుడి అరాచకంపై బాధితులు పలుమార్లు కలెక్టర్‌కు వినతులు సమర్పించినా ఫలితం లేకుండా పోయింది. ఇదే అదునుగా చదును చేసిన స్థలంలో ఆక్రమణదారుడు ఓ షెడ్డు నిర్మించేశాడు.

పొంచి ఉన్న ప్రమాదం

పద్మగిరి కొండపై వెలసిన శ్రీబాలజ్ఞాన దండాయుధ పాణి స్వామిని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ఆడికృత్తిక సమయంలోనే కాకుండా ప్రతి మంగళవారం తిరుపతి నుంచి వేలాది మంది భక్తులు పద్మగిరి కొండకు వెళుతుంటారు. భక్తుల సౌకర్యార్థం సుమారు రూ.2కోట్లు వెచ్చించి కొండపైకి సిమెంటు రోడ్డు నిర్మించారు. ఈ క్రమంలోనే కొండకు సమీపంలో సర్వేనంబర్ 263లో కొందరు నిరుపేదలకు గతంలో ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించింది. పలువురు అక్కడే ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. టీడీపీ నేత ఈ మేరకు కొండను కబ్జా చేసే క్రమంలో రామచంద్రయ్య అనే వ్యక్తి ఇంటి ప్రహరీ గోడను పడగొట్టించేశారు. ఈ ఘటనను చూసి ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రామచంద్రయ్య బ్రెయిన్ స్ట్రోక్‌తో కుప్పకూలిపోయాడు. పచ్చనేత భూ దాహానికి ఓ కుటుంబం బలైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే రూ.కోట్లు వెచ్చించి కొండపైకి నిర్మించిన రహదారి సైతం కుంగిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆక్రమణదారుడిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై తహసీల్దార్ రామాంజులు నాయక్‌ను వివరణ కోరగా ఆక్రమిత స్థలంలో



ఇంటి గోడలను కళ్ల ముందే ధ్వంసం చేయడంతో తట్టుకోలేక మంచం పట్టిన రామచంద్రయ్య

నిర్మాణాలను నిలుపుదల చేయించామని, రామచంద్రయ్య ఇంటి గోడలను ఏడాది క్రితం ధ్వంసం చేసినట్లు తెలిసిందన్నారు. ఆలయానికి వెళ్లే దారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆక్రమిత భూమిలో నిర్మాణాలను కూల్చివేస్తామని వెల్లడించారు.

వేద విద్యార్థులకు బహుమతులు



విద్యార్థులతో మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్ : తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా నడిచే వేద పాఠశాల విద్యార్థులకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. శుక్రవారం కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్‌లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ట్రోఫీలను అందించారు. ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు రత్నమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపాటి మునీశ్వరరెడ్డి, భానుకుమార్ రెడ్డి, చెంగల్‌రెడ్డి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ

తిరుపతి కల్చరల్ : ఇంప్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శుక్రవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సంస్థ జాతీయ అధ్యక్షులు మాధవి, రీజనల్ అధ్యక్షుడు పంచ ముఖేశ్వరరావు, తహసున్నీసా, మల్లారపు నాగార్జున, డాక్టర్ రవీంద్ర, లక్ష్మీనారాయణ, మునీంద్ర, సోమశేఖర్, ధనుంజయ పాల్గొన్నారు.